# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-2 జనవరి 21, 2015

రాష్ట్ర ప్రభుత్వం స్వైన్‌ఫ్లూ ప్రభావాన్ని తగ్గించడానికి యుద్ద ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నందున రాష్ట్రంలోని కార్పోరేట్ ఆసుపత్రులు కూడా సహకరించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు పిలుపునిచ్చారు. సామాజిక బాధ్యతగా ప్రభుత్వం, ఆసుపత్రులు పరస్పరం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి పనిచేయాలని సూచించారు. సచివాలయంలో బుధవారం నగరంలోని వివిధ కార్పోరేట్ ఆసుపత్రుల ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. స్వైన్‌ఫ్లూ వ్యాధి గ్రస్తులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ప్రతి కార్పోరేట్ ఆసుపత్రిలో ప్రత్యేక వార్డు ఏర్పాటు చేయాలని సూచించారు. స్వైన్‌ఫ్లూ వ్యాధిని ప్రభుత్వం, ఆసుపత్రులు సమర్దంగా ఎదుర్కొంటున్నాయనే భరోసాను ప్రజలకు కల్పించాలని చెప్పారు. వ్యక్తిగత పరిశుభ్రతపై ఆసుపత్రులు కూడా ప్రచారం నిర్వహించాలన్నారు. స్వైన్‌ఫ్లూ సోకిన పేషెంట్లను ఆసుపత్రుల్లో చేర్చుకుని చికిత్స అందించాలని, మందులు, ఇతర సహకారం అందించడానికి ప్రభుత్వం సిద్దంగా ఉన్నదని ముఖ్యమంత్రి వెల్లడించారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తికి కార్పోరేట్ ఆసుపత్రుల ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని, స్వైన్‌ఫ్లూ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్యం అందిస్తామని వెల్లడించారు. రోగ నిర్దారణ కోసం ఉపయోగించే పాలిమరైజ్ ఛైన్ రియాక్షన్ మిషన్ల వాడకానికి అనుమతి ఇవ్వాలని ఆసుపత్రుల విజ్ఞప్తి పట్ల ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.

ఉప ముఖ్యమంత్రి డా.టి.రాజయ్య, మంత్రులు టి.హరీష్‌రావు, తుమ్మల నాగేశ్వర్ రావు, పార్లమెంటరీ కార్యదర్శి జలగం వెంకట్రావ్, ఎంపి బూర నర్సయ్యగౌడ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్‌శర్మతో పాటు ఇతర అధికారులు, నగరంలోని అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల ప్రతినిధులు పాల్గొన్నారు.

---

సిపిఆర్ఓ టు సిఎం